జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 3 | జులై | 2025 ◆ పేజీలు : 4



## మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ధికారుల కుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు.ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు మరింత

2 లో..

## ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం



**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

- ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి,ప్రతి కార్యకర్తకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల, గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు,దైద రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు.ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి

2 లో..

## చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

- నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** చిమ్మపూడి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు బుధవారం పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని,ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం

మిగతా 2 లో...

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ... పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ
- ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన మంత్రివర్యులు పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు.ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఆధునీకరించిన ఖమ్మం

2 లో...

## మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాధాన్యత కల్పించాలని,ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులపట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా విధిగా కళాశాలలు,పాఠశాలలను,మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి...)

అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లాలో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు.పట్టణ, డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వర్షం వలన సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

**సత్తుపల్లి జూలై 2(ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లి జేవియర్ ఓసి లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందని30 వేల టన్నుల బొగ్గు,1.20క్యూబిక్ మీటర్ల ఓబి ఉత్పత్తికి ఆటంకం కలిగిందని పిఓ ప్రహ్లాద తెలిపారు. అదేవిధంగా కిష్టారం ఓసి లో కూడా 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 65 వేల క్యూబిక్ మీటర్ల మట్టి ఉత్పత్తికి ఆటంకం కలిగిందని పిఓ నరసింహారావు తెలియజేశారు.



# చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల





(మొదటి పేజీ తరువాయి...)

అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాధపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఇటీవల కాలంలో మరణించిన,గ్రామ శాఖ అధ్యక్షుడు పాపయ్య కుమారుడు వారి ఆ కుటుంబాన్ని అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జోన బోయిన పాపయ్య,మాజీ వార్డు మెంబర్ గొర్రె మాధవరావు,ఇట్టి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోటేరు నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షులు గుండ్ల గోవర్ధన్, కొటేరు శశిధర్ రెడ్డి తూము సత్యనారాయణ పొన్నం యాదగిరి, దొంతు వెంకన్న,కణతాల వెంకన్న,వల్ల పిన్ని మాధవయ్య ముద్రబోయిన పుల్లయ్య పరిమిశెట్టి శ్రీను ముత్యాలు రాంబాబు, పూర్ణ చంద్రరావు, హనుమంతరావు, బాతుల రమణ సుధాకర్, లక్ష్మణ్ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, మొదలగువారు పాల్గొన్నారుప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు







(మొదటి పేజీ తరువాయి...)

రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం-ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలను 200 శాతం పెంచామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు.గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులకు ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు.ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు.ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ రామ్ ప్రసాద్,మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం





- వర్షపు నీటిని పరిశీలించిన
- నేషనల్ హైవే అధికారులు..

**తల్లాడ, జూలై 2 (ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా తల్లాడలోని రింగ్ రోడ్డు లో ప్రధాన రహదారిపై వర్షపు నీరు భారీగా నిల్వ ఉంటున్నాయి. దీంతో ఈ విషయాన్ని తల్లాడ మండల అధికారులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. బుధవారం ఆ రహదారిని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని నేషనల్ హైవే అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ జి కిరణ్ పరిశీలించి మార్గదర్శకాలు చేశారు. రహదారిలో పారిశుద్ధ్యం ఉండటం వల్లే నీరు నిల్వ ఉంటుందనే అంచనాకు వచ్చారు. వాటిని తొలగిస్తే రహదారి పై నీరు నిలవకుండా పోతాయని పేర్కొన్నారు. వీటిని పరిశీలించేందుకు రేపో మాపో అధికారులు వచ్చి పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ పంచాయతీ ఈవో కృష్ణారావు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- 50 మందికి రూ. 11.24లక్షల మేరకు లబ్ధి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీ ఎంఆర్ ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు.ఖమ్మం,పాలేరు, మధిర,వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50మందికి రూ.11.24లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు.అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు.ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కోటయ్య జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, జూలై 2 ప్రజా జ్యోతి :** సీనియర్ జర్నలిస్ట్ పెంటమళ్ల కోటయ్య జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, రేఖా బద్రి, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, మేకల వెంకటేశ్వర్లు, యడవల్లి నాగరాజు, మారగాని అంజయ్య, కడియాల నరేష్, కె.నాగరాజు, మారగాని నాగయ్య. యడవల్లి అనిల్, తోళ్ల సురేష్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన చుంచు మంజూష, ఆదూరి మేఘన లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్నవారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, స్థానికులు చుంచు వెంకటేశ్వర్లు, సాయి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కవి వీరబాబుకు ఘనంగా సన్మానం



**నేలకొండపల్లి, జులై 2 ప్రజా జ్యోతి :** మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిన వీరబాబు ను మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల కవి సామ్రాట్ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...గ్రామీణ ప్రాంతంలో పుట్టిన వీరబాబు అనేక అవార్డులు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతం కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, సూరేపల్లి రవి, బచ్చలకూరి నాగరాజు, భద్రయ్య, మధార్, కడియాల నరేష్, కైలాసపు వెంకటేష్, మేకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ట్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు




**సత్తుపల్లి జూలై2(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బి ఫార్మసీ విద్యార్థులకు ఎయిడ్స్ పై జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ రెడ్ రిబ్బన్ క్లబ్ 2025 ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ప్రొఫెసర్ నరసింహారావు, రిటైర్డ్ కాకతీయ డీన్ యూనివర్సిటీ డి ఎం వి ఎస్ సత్యకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు కల్పించి, మరణాలను తగ్గించారని, వైద్య సిబ్బంది ద్వారా అవేర్నెస్ పెంచి ఎయిడ్స్ ను నియంత్రించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేశారన్నారు. ఎయిడ్స్ నివారించాలంటే కల్తీ రక్తం ఎక్కించుకోవద్దని, వాడిన సిరంజీ లను వాడవద్దని విద్యార్థులకు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో యాక్టివ్ గా ఉన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయవరపు కుమార్ రాజా, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్, కళాశాల చైర్మన్ కంచర్ల సత్యనారాయణ,కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నేలకొండపల్లి, జులై 2 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ ని కోరుకుంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో తెలంగాణ జాగృతి నాయకురాలు అనిత తండ్రి నల్లబోతు నరసింహారావు ఇటీవల మృతి చెందాడు. కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతి ని తెలియచేశారు. ఆమె విలేకర్ల తో మాట్లాడారు... తెలంగాణ లో కాంగ్రెస్ హామీలు అమలు చేయటంతో విఫలం కావటంతో ప్రభుత్వం పై వ్యతిరేకత కనిపిస్తుందని అన్నారు. అందుకే ప్రతీ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత 90 మంది కి పైగా విద్యార్థులు చనిపోయారని అన్నారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు పాల్గొన్నారు.

## దురిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన మట్టా

**సత్తుపల్లి జూలై2(ప్రజా జ్యోతి):** పట్టణంలోని దురిశెట్టి నాగాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. బుధవారం ఆయన దశ దినకర్మ కావటంతో,సిద్ధారం రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఇమ్మినేని ప్రసాద్,కమల్ పాషా, గ్రాండ్ మౌలాలి, కొప్పుల ప్రసాద్ రెడ్డి, వందనపు సత్యనారాయణ, మానుకోట ప్రసాద్,శ్రీధర్, యూనిస్ తదితరులున్నారు.

## ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వరదల మందస్తు చర్యలు బోట్లను, సిబ్బంది సిద్ధం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వర్షాల నేపథ్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ ముందస్తుగా పలు చర్యలు చేపట్టింది.ముఖ్యంగా వరదలు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల రక్షణకు బోట్లను, అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచి వరదల వల్ల ప్రభావితమయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ బోట్లను ఉంచేందుకు బోట్లతో ట్రైల్ రన్ నిర్వహించారు. , రెస్క్యూ టీమ్‌లను సమన్వయంతో పని చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది.

## అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ప్రీ–మాన్సూన్ చర్యల ప్రణాళిక, ప్రస్తుత శానిటేషన్ కార్యక్రమాలపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు శానిటేషన్ జవాన్లు పాల్గొన్నారు.సమీక్షలో కింది ముఖ్య అంశాలపై దృష్టి కేంద్రీకృషించాలని చెప్పారు.డ్రైనేజీల డీసిల్టింగ్ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు నగరంలోని అన్ని డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయాలని, మురుగు నీటి నిల్వలు కాకుండా ఉండేందుకు సిల్ట్ తొలగింపు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇంటింటి చెత్త సేకరణ ప్రతి వార్డు, ప్రతి వీధిలో 100% ఇంటింటి చెత్త సేకరణ అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,చెత్త సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకుండా పర్యవేక్షణ నిర్వహించాలన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తత తక్కువ ఎత్తు ప్రాంతాలు,వరదలకు లోనయ్యే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జవాన్లు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (GVPs) పర్యవేక్షణ నిత్యం జి వి పి లపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, అక్కడ చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రతను నిర్వహిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## విద్యార్థులకు చేయూత ట్రస్ట్ సాయం



**కొణిజర్ల జూలై 02 ప్రజాజ్యోతి :** మండల పరిధిలో చిన్నమునగాల గ్రామ ఎస్సి కాలనీలో గల ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చేయూత ట్రస్ట్ సభ్యులు, స్థానిక గ్రామ అధికారిణి చిట్టెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యావతితో కలిసి నోట్ పుస్తకాలు, పెన్నులు అందించినారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, తాటిపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపగంటి రవి మాట్లాడుతూ సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది వికసించాలంటే విద్యతోనే సాధ్యం అవుతుందని,విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకొని, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపగంటి చిన్నబాబు, పాపగంటి రాజేష్, అంగన్వాడీ టీచర్ ప్రిస్కెల,ఆశ వర్కర్లు పాపగంటి కస్తూరి, బంక రాంబాయి, తదితరులు ఉన్నారు.

# మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ

- **శివ బ్లడ్ బ్యాంక్, సిరి బ్లడ్ బ్యాంక్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్, మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్'లను ఆకస్మిక తనికీలు నిర్వహించిన అధికారులు.**
- **రిజిస్ట్రేషన్ లేకుండా బ్లడ్ బ్యాంక్ ను నిర్వహించవద్దు.**
- **నిపుణులైన డాక్టర్,శిక్షణ పొందిన సిబ్బంది తప్పనిసరి.**
- **రక్తదాతల వివరాలు, వారి హెల్త్ ప్రొఫైల్ కూడా అందుబాటులో ఉంచాలి**
- **బ్లడ్ కలెక్షన్, బ్లడ్ స్టోరేజ్, ఇతర పరిక్షలు నిర్వహించే గదులు, బ్లడ్ బ్యాంక్ పరిసరాలు పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా వుండాలి**
- **రికార్డులు, రిపోర్టుల నిర్వహణ సరిగ్గా వుండాలి**
- **అధునాతనమైన యంత్రాలు, పరికరాలు వుండాలి.**
- **వేస్ట్ మ్యానేజ్మెంట్ నిర్వహణ లేనిచో లైసెన్స్ లు రద్దుచేయబడుతాయి**
- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం ఖమ్మం పట్టణంలోని 'శివ బ్లడ్ బ్యాంక్, సిరి బ్లడ్ బ్యాంక్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్,మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ ' లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి నిర్వాహకులకు చెక్ లిస్ట్ ప్రకారం బ్లడ్ బ్యాంక్ నిర్వహణ గురించి తెలిపారు.మౌలిక వసతుల నిర్వహణ,భవనం పరిశుభ్రంగా ఉండి సక్రమంగా వెలుతురు కలిగి ఉండాలని, రక్త సేకరణ,పరీక్షలు,రక్తనిల్వ, దాతల విశ్రాంతి ఏర్పాట్లు, చేతులు కడగడానికి నీటి నిర్వహణ, బయోమెడికల్ వ్యర్థాలను డిస్పోస్ విధానం, లైసెన్స్, చట్టబద్ధమైన డ్రగ్ కంట్రోల్ లైసెన్స్ ఫారమ్ 28-C లేదా 28- కలిగి ఉండాలని, రిసిప్షన్ కౌంటర్లో అందరికి కనపడేవిధంగా లైసెన్స్ ను ఉంచాలని, రక్తదాతల నమోదులు, అంగీకార పత్రాలు తీసుకోవాలని, రక్త సేకరణ, పరీక్ష, రక్తనిల్వ మరియు రక్తం ఎవరికీ జారీ చేశారో వివరాలు జాగ్రత్త పరచాలి. రక్తదాత ఎంపిక,రక్తదాతల స్క్రీనింగ్ సక్రమంగా నిర్వర్తించాలని, రక్తదాతలు విశ్రాంతి తీసుకునేందుకు వసతి కల్పించాలని,రక్త సేకరణ స్టెరైల్ మరియు డిస్పోజబుల్ పరికరాలు వాడాలని,రక్త బ్యాగ్‌లపై ప్రత్యేక ఐడి నంబర్,సేకరణ మరియు గడువు తేదీ స్పష్టంగా ఉండాలని,రక్త సేకరణ శుభ్రమైన పరిసరాల్లో చేయాలనీ, రక్తన్ని సేకరించడానికి ముందు తప్పనిసరి హెచ్ఐవి , హెపటైటిస్ B, C, సిఫిలిస్ వి డి ఆర్ ఎల్ , మలేరియ, బ్లడ్ గ్రూపింగ్ మొదలైన పరీక్షలు చేయాలనీ, పరీక్షల కోసం సరైన యంత్రాలు, సాంకేతిక నిపుణులు ఉండాలని,రక్తం నిల్వ 2°C–6°C ఉష్ణోగ్రత వద్ద వుండాలని, ఉష్ణోగ్రత మానిటరింగ్ మరియు అలారం వ్యవస్థ వుండాలని,ప్లాస్మా, ప్లేట్లెట్లు, పూర్తి రక్తం కోసం వేరుగా నిల్వ చేసే ఏర్పాట్లు వుండాలని, మంచి కండిషన్ లో వున్న రక్తబ్యాంక్ ఫ్రిజ్, సెంట్రిఫ్యూజ్, హిమోగ్లోబినోమీటర్‌లు వుండాలని,అవసరమైన స్థాయిలో వైద్య పరికరాలు సిద్ధంగా వుంచుకోవాలని, బ్లడ్ బ్యాంక్ మాన్యువల్‌కు అనుగుణంగా శిక్షణ పొందిన వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బందిని నియమించాలని, వ్యర్థాల నిర్వహణ, బయోమెడికల్ వ్యర్థాలు సక్రమంగా వేరు చేసి,నిర్వహించాలని,రిజిస్టర్లు,రికార్డులు 5 సంవత్సరాల వరకు తప్పనిసరిగా భద్రపరచాలని, ప్రజలకు నాన్యమైన సేవలు అందించాలని,ప్రజల నుంచి కంప్లైంట్స్ వస్తే ఎంక్వయిరీ చేసి లైసెన్సులను రద్దుచేస్తామని, నిరంతరం మానిటరింగ్ చేస్తామని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి 'శివ బ్లడ్ బ్యాంక్, సిరి బ్లడ్ బ్యాంక్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ మరియు మమత మెడికల్ కళాశాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను' హెచ్చరించారు.

## మైన్ డైమండ్ షో , నువా బై మైన్ డైమండ్స్ కలెక్షన్ ఆవిష్కరించిన కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల , డాక్టర్ రాధిక , డాక్టర్ శ్రావ్య , రజిత

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో మైన్ డైమండ్స్ షోని ప్రారంభించింది . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ .ఈ సంస్థ తమ ఖమ్మం షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించింది . ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు శ్రేయోభిలాషులు , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు .వినియోగదారులు ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు ,వివాహ ఆభరణాలు , లైట్ వెయిట్ ఆభరణాలు , పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు . మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో 01 జూలై నుండి 07 జూలై 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు .వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చునని తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధి పొందవచ్చు అని తెలిపారు . ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర ,ఏ ధర తక్కువ ఉంటే ఆధర చెల్లించే సదవకాశం ఉందన్నారు .ఈ డైమండ్ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి . బంగారు ఆభరణాల ,రత్నాభరణాల తరుగు చార్జీలపై ప్లాట్ 30 శాతం తగ్గింపు కలదు .వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు పొందవచ్చునని తెలిపారు .మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా ,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం వజ్రాలపై 100 శాతం విలువ ,నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్.యు.ఐ.డి.బంగారం ,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28–పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ.జీ.ఐ , జీ. ఐ.ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు ,బైబ్యాక్ గ్యారెంటీ ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ ,జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు .విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల, డాక్టర్ రాధిక, డాక్టర్ శ్రావ్య ,రజిత లు తెలిపారు . ఈ సందర్భంగా షో రూమ్ హెడ్ ఎం విష్ణు , అసిస్టెంట్ షో రూమ్ హెడ్ నిహాద్ , షోరూమ్ మేనేజర్ రామారావు లు మాట్లాడుతూ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ , ఇప్పటివరకు 400కి పైగా షోరూములు , 14 హోల్ సేల్ యూనిట్లు ,కార్యాలయాలు ,డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం ,ఆస్ట్రేలియా ,కెనడాయూకే ,యూఎస్ఏ ,మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నదని , ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచిందని , డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మలబార్ హెచ్ ఎన్ ఐ కస్టమర్లు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

